# కృష్ణమోహన్ కథాస్రవంతి

## భాగం-1



డా॥ దవులూరి శ్రీకృష్ణ మోహన రావు

# కృష్ణమోహన్ కథాస్రవంతి

## భాగం - 1

డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు

# కృష్ణమోహన్ కథాస్రవంతి

## భాగం - 1

1. దొక్కారం కథలు
2. తూగోజి కథలు

"కథా సంపుటములలోని ఎన్నిక చేసిన కథలతో

సేవా సంస్థల సహాయార్థం ప్రచురించబడిన కథా సంపుటం"

డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు

# కృష్ణమోహన్ కథా స్రవంతి
KRISHNAMOHAN KADHASRAVANTHI

డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు
DR. DAVULURI SRI KRISHNA MOHANA RAO

తొలి ముద్రణ
ద్రాక్షారం కథలు, జనవరి 2008
తూగోజి కథలు, నవంబరు 2008.
ద్వితీయ ముద్రణ
(Compiled edition)
కృష్ణమోహన్ కథా స్రవంతి (భాగం -1) నవంబరు 2011

| | | |
|---|---|---|
| ప్రతులు | : | 1000 |
| ధర | : | రూ. 150 |
| కవర్ డిజైన్ | : | జి.వి. అమరేశ్వరరావు |
| డి.టి.పి | : | జె. క్రాంతికుమార్, అభి.కాం,<br>ఫిలింనగర్, హైదరాబాద్.<br>ఫోన్ : 9849762401 / 040-66772414 |
| ముద్రణ | : | కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్ |
| ప్రతులకు | : | విశాలాంధ్ర అన్ని బ్రాంచీల్లోను |
| హక్కులు | : | డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు<br>1-98/6/ఎ/66, అరుణోదయ కాలనీ<br>మాదాపూర్, హైదరాబాద్ - 500 081.<br>ఫోన్లు : 040 - 40206844<br>9949959484 |

డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు

# ఈనాడు సమీక్షలు

## "ద్రాక్షారం కథలు" - అదో ప్రయాణం

రైలు ప్రయాణం మెల్లగా మొదలై క్రమేపీ వేగం పుంజుకుంటుంది. ద్రాక్షారం కథలు చదివే పాఠకుడి స్థితీ ఇలానే ఉంటుంది. ద్రాక్షారం పరిసరాల్ని పరిచయం చేస్తూ అక్కడి వ్యక్తులతో కరచాలనం చేయిస్తూ ముందుకు సాగుతుందీ రచన. డా॥ దవులూరి శ్రీకృష్ణమోహనరావు చేసిన హాస్య సేద్యం బాగానే పండింది. 'డిప్టీ తాసిల్దారు' పలకరింపుతో ప్రారంభమయ్యే ఈ కథా ప్రయాణం 'ప్రెసిడెంటు పెంటమ్మ' కబుర్లతో ముగుస్తుంది. 'పేకాట పాపారావు', 'నిజం మరీ చేదు', 'లేడిగాడి....' ఇలా సాగుతుంది. పల్లెవాసుల నుడికార నాడిని పట్టి కథలో గుదిగుచ్చారు రచయిత.

- **భావన**

## "తూగోజి కథలు" - అయ్.. బావున్నాయండీ!

పుస్తకం పేరే వెల్లడిస్తున్నట్లు ఇందులోని పాతిక కథల్లో పాత్రలు, ప్రదేశాలు, సన్నివేశాలు వగైరాలన్నీ తూర్పుగోదావరి జిల్లాకుసంబంధించినవే. స్థానికత వల్ల భావ సాంద్రత, ప్రామాణికత పెరుగుతాయి. పాఠకుల్లో జిల్లా చుట్టివచ్చిన అనుభూతి కలుగుతుంది. రాసినట్టు కాకుండా చెప్పినట్లు కథ నడిపించే కళ ఈ రచయితకు బాగా అబ్బింది. కథనంలో వాడిన నుడికారం, సంభాషణల్లో ఉపయోగించిన మాండలికం హృద్యంగా ఉన్నాయి. వస్తు వైవిధ్యం కథలకి రాణింపుతెచ్చింది. వైద్య రంగానికి చెందిన రచయిత 'ఆడోళ్ల గొడవ'ను రకరకాలుగా చూపడం చాలా కథల్లోని ప్రత్యేకత. చీకటి బతుకుల్లోని దైన్యాన్ని ఆమె శరీరం మలినమయ్యిందేమో గాని మనసు మాణిక్యమే' అనే ఉదార దృష్టితో అన్వయించడం విశేషం కథల్లోని హాస్యం, శృంగారం, కొంటెతనం పాఠకుడికి గిలిగింతలు పెడతాయి.

- **జి.రా**

# కథాక్రమం


| | | |
|---|---|---|
| 1. | లేడిగాడు | 1 |
| 2. | రత్తమ్మ కంపెనీ | 16 |
| 3. | తూగోజి మెస్ | 22 |
| 4. | వాక్చాతుర్యం | 36 |
| 5. | హారతి | 42 |
| 6. | బాల మహర్షి | 51 |
| 7. | మరియదాస్ స్వస్తత సభలు | 59 |
| 8. | రాజకీయ చదరంగం | 65 |
| 9. | అనుభవం | 82 |
| 10. | ప్రస్థానం | 87 |
| 11. | భూతం | 97 |
| 12. | పెట్టుబడి | 104 |
| 13. | చెరపకురా, చెడేవు | 110 |
| 14. | మర్రిచెట్టు | 119 |
| 15. | గిన్నిస్ రికార్డు | 125 |
| 16. | ముగ్గురు మటాషీలు | 131 |
| 17. | భూతరాజు | 140 |
| 18. | జాతర | 144 |
| 19. | SP రెడ్డి SP | 155 |
| 20. | చిత్రం - విచిత్రం | 167 |
| 21. | రెడ్‌లైట్ - డెడ్ లైఫ్ | 174 |
| 22. | పిశాచి | 180 |
| 23. | డాక్టరు గారూ - డొక్కు స్కూటర్ | 188 |
| 24. | తొండ చచ్చిందిరోయ్ | 194 |
| 25. | డిప్టీ తాసిల్దారు గారు | 202 |
| 26. | సంక్రాంతి అల్లుడు | 209 |
| 27. | ఆటంబాంబు | 220 |
| 28. | సుపుత్రప్రాప్తిరస్తు | 224 |
| 29. | దత్తుడు - హనీమూన్ | 231 |
| 30. | డాక్టర్లూ కిలాడీలే | 235 |
| 31. | మాచ్ ఫిక్సింగ్ | 240 |

| | | |
|---|---|---|
| 32. | దేవుడెలిసాడు | 243 |
| 33. | అంత్యక్రియలు | 250 |
| 34. | నున్న వీరమ్మగారు | 254 |
| 35. | దూడల అమ్మిరాజుగారమ్మాయి | 258 |
| 36. | అచ్చోసిన ఆంబోతు | 262 |
| 37. | గోళ్ళ వైద్య శిబిరం | 267 |
| 38. | పేకాట పాపారావు | 271 |
| 39. | నిజం మరీ చేదు | 277 |
| 40. | కన్నెరికం | 282 |

# 1. లేడిగాడు

అతని పేరు 'లేదు'. వాళ్ళింటి పేరు కర్రి.

ద్రాక్షారం ఆకులోరి వీధిలో ఒక సందులో ఉంటాది వాళ్ళిల్లు.

అతనికా పేరు ఎలా వచ్చిందంటే – అతనికంటే ముందు పుట్టినోళ్ళను పుట్టినట్లు, యములోళ్ళు తీసుకుపోతుంటే, వాళ్ళమ్మ పుట్టినోడు యిక్కడ 'లేదు' అనుకొని యములాళ్ళు వెళ్ళిపోతారని ఆపేరెట్టింది.

అలానే యములాళ్ళు వచ్చి వాడు 'లేదు' అని వెళ్ళిపోయేవారు.

అలా బతికి బట్టకట్టినోళ్ళే అబద్దం, పెంటయ్య వగైరాలు. మా ప్రాంతంలో ఒకడు పుట్టింది అబద్దం అయితే, మరొకడ్ని పెంటమీద పారేసి, తిరిగి తెచ్చుకొన్నారు పెంటయ్య పేరు పెట్టి.

కాని వాడికైదేళ్ళప్పుడు కోటిపల్లి శివరాత్రి స్నానాలకెడితే అక్కడ యములాళ్ళ కాడు కనపడ్డాడు. ఆపేరెట్టి తమని బురిడి కొట్టించేసిందని,వాడినొదిలేసి, వాళ్ళమ్మను, పెనాల్టీగా వాళ్ళ నాన్నను గోదాట్లో ముంచేసి, తీసికిపోయారు యములాళ్ళు.

వాడెనకాల ఎనిమిదెకరాల మాగాణి,గుడి ఎదుట పెద్ద కొట్టు ఉండటం వలన చుట్టాల్లో వాడ్నెవరు పెంచుకోవాలో తేల్చుకోలేక అందరూ కలిసి పెంచేరు.

ఆ ఆస్తే లేకపోతే ఏదో అనాధాశ్రమంలో చేర్చేసి చేతులు దులిపేసుకొనేవారు. కాని నిజంగా అనాథను చూసినట్టే చూశారు.

అందరూ లేడిగా అని పిలిచేవారు. మొదట్లో వింతగా అనిపించినా, అందరికీ అలానే అలవాటయిపోయింది.

లేడిగాడికి ముగ్గురు పినతల్లులు, ముగ్గురు మేనత్తలు ఉన్నారు.

వాడింట్లో ఒకరి తర్వాతొకరు, రెండేసి నెలలు మకాం వేసి వాడి బాగోగులు చూసేటట్లు, వాడి ఆస్తి మీదొచ్చేది సమానంగా పంచుకొనేటట్లు ఒప్పందానికొచ్చారు.

గుడెదర ఉన్న వాడి కొట్టు వెచ్చాకోమట్ల చేతిలో ఉంది. లేదు తండ్రి ఎవర్నో పట్టుకొని పెద్ద కంపెనీకి హోల్‌సేలు రైటు పొందాడు. ఆ కంపెనీ సరుకులు ఆ కొట్లో పెట్టి నడుపుతూ, ఆపని తన వలన కాదని వెచ్చా వారికి కొట్టుకు నెలనెలా అద్దెయిచ్చేటట్లు, ఆ కంపెనీ సరుకుల మీది లాభంలో పదోవంతు వెచ్చా వారిచ్చేటట్లు ఎగ్రిమెంట్లు చేసుకొన్నాడు.

వెచ్చావారు లేడిగాడి బంధువులకు ఆ డబ్బు యివ్వకుండా, నెలనెలా అద్దె సంవత్స రాంతంలో లాభంలో పదోవంతు బేంకులో కట్టేవారు 'లేదు' పేరు మీద.

వాడి చదువుమీద ఎవరూ శ్రద్ధ పెట్టలేదు. అయినా పదో తరగతి వరకు చదివాడు హైస్కూల్‌లో.

అందరూ చిన్నప్పటి నుంచి లేడిగాడని పిలుస్తుంటే లేడిలా పరిగెట్టాలనుకొని అన్ని పనులు తొందర తొందరగా చేసేసేవాడు.

రేపు చేద్దామనుకొన్న పని ఈ రోజే చేసేసేవాడు.

లేడిగాడికి పద్దెనిమిదేళ్ళు వచ్చాక మేనత్తలు మా పిల్లని చేసికో, మా పిల్లని నీకోసమే కన్నాం అంటుంటే, ఆ పీడ పడలేక స్నేహితుడు మాచ్రావు ద్వారా వెంకటాయ పాలెం తోటోరి అమ్మాయిని చేసికొన్నాడు.

లేడిగాడు అంత తెలివి తక్కువ వాడేం కాదు. తన చుట్టాల చూపంతా తన ఆస్తి మీదే ఉందని తెలుసు.

పెళ్ళి అయ్యాక చుట్టాలనందరినీ తరిమేశాడు.

అనుకొన్న పని అనుకొన్నట్లు తొందరగా చేసేయటమే కాని వెనక్కి చూసే ప్రశ్నే ఉండేది కాదు. మాట తొందర, మనసు మాణిక్యం.

అందరూ 'లేడు' అంటున్నారని, ఉన్నాననిపించుకోవాలని ఎక్కడలేని సందడి పుట్టించేవాడు.

కలకత్తాలో కొన్నాళ్ళుండి వచ్చిన సేట్‌తో స్నేహం చేసి, బెంగాలి పంచె కట్టు నేర్చుకొన్నాడు. పంచెకొసలు లాల్చీ జేబులో దూర్చే నేర్పు సంపాదించాడు.

తెల్లగా, సన్నగా పొడువుగా, పొడుగాటి ముక్కుతో నోట్లో సిగరెట్టు, బెంగాలి పంచెకట్టు, లాల్చీతో ద్రాక్షారం సెంటర్లో లేడిగాడు హడావుడిగా తిరుగుతుంటే ఫేమిలీ లేడీస్ కూడ సినిమాకు పోతూ మొగుడు చూడకుండా వెనక్కి తిరిగి వాడ్ని చూసేవారు.

పెళ్ళయిన అయిదేళ్ళలో యిద్దరు కూతుర్లను కని పెద్ద కూతురుకు పదిహేడు వచ్చేటప్పటికి పిచ్చి కుక్క కరిసి లేడిగాడి భార్య చనిపోయింది.

ఆమె సంవత్సరీకం వెళ్ళే లోపలే ఒకే పందిరిలో యిద్దరు కూతుళ్ళూ వీరమ్మ, సత్తెమ్మలకు పెళ్ళిళ్ళు చేసేసేడు. వీరమ్మకు 18 ఏళ్ళు సత్తెమ్మకు 16 ఏళ్ళు. వీరమ్మను తోటపేట, సత్తెమ్మను వెలంపాలెం యిచ్చాడు.

ఇద్దరికీ చెరో రెండెకరాలు రాసేసేడు. చెరో పదివేలు బేంక్‌లో వాళ్ళ పేరు మీద వేశాడు. భార్య నగలు చెరో యిరవైకాసులు యిచ్చేశాడు.

కాపురాలకు పంపించే ముందు, పరోక్షంగా ఆడదిక్కులేని యిల్లు కనుక తరచు రావద్దని, చూడాలనిపిస్తే తానే వస్తానని చెప్పివేశాడు.

వాళ్ళు తమతో వచ్చి ఉండమని బలవంతం చేసారు. వాళ్ళు రమ్మంటున్నది తన డబ్బుదక్కించుకొందామనే కాని తన మీద ప్రీతితో కాదు అనుకొన్నాడు. డబ్బు మీదున్న ప్రీతి, మనిషి మీదుండదని సొయంగా గ్రహించినవాడతను.

వెచ్చాషావుకార్లు బేంక్‌లో వేసిన డబ్బు అంతా తీసి ఫిక్సెడ్ డిపోజిట్ చేశాడు. నెలనెలా కొట్టు అద్దె వస్తుంది. కౌలుకిచ్చిన భూమి మీద శిస్తు వస్తుంది. లేడిగాడిపని దర్జాగా నడచిపోతుంది. వెచ్చావారిచ్చే 10శాతం ఎలాగూ వస్తుంది.

రెండుపూట్లకు ప్రొద్దుటే తనే వండేసుకొని, భోజనం చేసేసి పదిగంటలకు ద్రాక్షారం సెంటరుకొస్తాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1205**

* * *